మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శనివారం
SATURDAY
10.5.2025

శనివారం, సూర్యోదయం: 5-46, సూర్యాస్తమయం: 6-39. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: త్రయోదశి సాయంత్రం 5-29 వరకు. నక్షత్రం: చిత్ర రాత్రి 3-14 వరకు. వర్జ్యం: ఉదయం 9-09 నుంచి ఉదయం 10-58 వరకు. రాహుకాలం: ఉదయం 8-59 నుంచి ఉదయం 10-36 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-46 నుంచి ఉదయం 6-38 వరకు. అమృతకాలం: రాత్రి 8-01 నుంచి రాత్రి 9-49 వరకు.

హైదరాబాద్
HYDERABAD
పేజీలు: 12+4
Pages: 12+4

సంపుటి (Volume): 14
సంచిక (Issue): 335
వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline


## మన జవాన్ వీర మరణం

సరిహద్దుల్లో జరిగిన కాల్పుల్లో అసువులుబాసిన మురళీనాయక్

సత్యసాయి జిల్లాలోని ఆయన స్వస్థలానికి నేడు పార్థివదేహం




› 2




**పాకిస్థాన్ దుర్మార్గానికి సాక్ష్యాలివిగో..**

పూంఛ్‌లోని గురుద్వారా వద్ద..



సరిహద్దుకు సమీపంలోని ప్రాంతాల్లో జనావాసాలు, ప్రార్థనాలయాలు లక్ష్యంగా పాకిస్థాన్ దాడులకు తెగబడుతున్నది. పూంఛ్‌లో పాక్ జరిపిన దాడిలో దెబ్బతిన్న గురుద్వారా పరిసరాలను చూపిస్తున్న యువకులు

కశ్మీర్‌లోని యూరీలో..



బారాముల్లా జిల్లాలోని యూరీలో పాక్ దాడులతో పూర్తిగా ధ్వంసమైన తన ఇంటిని పరిశీలిస్తున్న స్థానికుడు

హోషియార్‌పూర్ (పంజాబ్)



పాక్ ప్రయోగించిన ఓ క్షిపణిని భారత సైన్యం కూల్చడంతో దాని శకలాలు పంజాబ్‌లోని హోషియార్‌పూర్ ప్రాంతంలో పడిన దృశ్యం

పంజాబ్ భటిండాలో..



పంజాబ్‌లోని భటిండా జిల్లాలో ఓ పొలంలో పడిన క్షిపణి శకలం

రాజస్థాన్ జైసల్మేర్‌లో..



రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో డ్రోన్ కూల్చగా లభ్యమైన పేలుడుసామగ్రి

# బరితెగించిన పాక్.. పౌరులపై అటాక్

## జనావాసాలే లక్ష్యంగా దాడులు.. తిప్పికొడుతున్న భారత్

- ఎల్‌వోసీ వెంట పాక్ విచక్షణా రహిత కాల్పులు
- సరిహద్దు రాష్ట్రాల్లోని గ్రామాలపైకి మోర్టర్ షెల్స్
- దాడిలో సైనికుడు సహా ఇద్దరు పౌరుల దుర్మరణం
- మూడు రోజుల్లో 19కి చేరిన మృతుల సంఖ్య
- దాడుల్ని సమర్థంగా తిప్పికొడుతున్న భారతసేన
- ఏడుగురు చొరబాటుదారుల్ని మట్టుబెట్టిన ఆర్మీ
- ఢిల్లీలో త్రివిధ దళాధిపతులతో ప్రధాని మోదీ భేటీ
- టెరిటోరియల్ ఆర్మీ రెడీ చేయాలని కేంద్రం ఆదేశం

భారత్‌ను నేరుగా ఎదుర్కొనే సత్తాలేక పాకిస్థాన్ దుర్మార్గానికి ఒడిగడుతున్నది. పౌరుల ఆవాసాలు, ప్రార్థనాలయాలే లక్ష్యంగా దాడులకు తెగబడుతున్నది. సరిహద్దు రాష్ట్రాల్లోని గ్రామాలపైకి డ్రోన్లు, క్షిపణులను ప్రయోగిస్తున్నది. తాజాగా శుక్రవారం ఈ దాడుల్లో ముగ్గురు మృతిచెందారు. దీంతో మూడురోజుల్లో పాక్ దురాగతానికి బలైన వారిసంఖ్య 19కి చేరింది. శుక్రవారం రాత్రి కూడా పాక్ భూభాగం నుంచి వందలాది డ్రోన్లు భారత నగరాలే లక్ష్యంగా దూసుకువచ్చాయి. వాటిని ఎక్కడికక్కడ మన సైన్యం కూల్చివేసింది. › 2

### నేలకూలుతున్న దాయాది డ్రోన్లు

రెండోరోజూ పాక్ దుస్సాహసం

జమ్ముకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాలపైకి దాడులకు యత్నం

వచ్చిన డ్రోన్లను వచ్చినట్టు కూల్చి పారేస్తున్న భారత్ సైన్యం › 2

జమ్ములోనే వందకు పైగా ధ్వంసం

సరిహద్దు ప్రాంతాల్లో బ్లాకౌట్



### పాక్ పక్కలో బలూచ్ బల్లెం

బీఎల్ఏ వరుస దాడులతో సైన్యం ఉక్కిరిబిక్కిరి › 4

స్వతంత్ర దేశంగా ఐరాస గుర్తించాలి: వేర్పాటువాదులు

### దేశమంతా హైఅలర్ట్

భద్రతను లెవల్-1 నుంచి లెవల్-2కు పెంచిన కేంద్రం

కీలక ప్రాంతాల్లో హై సెక్యూరిటీ

ఢిల్లీలో బహుళ అంతస్తుల భవనాలపై సైరన్ల ఏర్పాటు

బయటకు రావద్దంటూ సరిహద్దు ప్రజలకు హెచ్చరికలు › 3




### దేశ రక్షణ నిధికి ఉద్యోగుల విరాళం

పహల్గాంలో అమాయక ప్రజల ఉసురుతీసి విర్రవీగిన ఉగ్రవాద మూకలకు, వారిని ఎగదోసిన పాకిస్థాన్‌కు దిమ్మతిరిగేలా.. భారతదేశం సత్తా ఏమిటో రుచి చూపిస్తూ.. వీరోచిత పోరాటం జరుపుతున్న భారత సైన్యానికి, త్రివిధ దళాలకు 'నమస్తే తెలంగాణ', తెలంగాణ టుడే పత్రికల ఉద్యోగులు, సిబ్బంది జేజేలు పలుకుతున్నరు. దేశప్రజలు గర్వించే విజయాలను అందిస్తున్న సైన్యానికి పూర్తి సంఘీభావం తెలుపుతూ, తమవంతు కర్తవ్యంగా దేశ రక్షణ నిధికి ఒకరోజు వేతనాన్ని విరాళంగా ప్రకటిస్తున్నం.

- చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్

- సైన్యానికి సంఘీభావం





'ఆపరేషన్ సిందూర్'కు మద్దతుగా, భారత సైన్యానికి సంఘీభావంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం భారీ ప్రదర్శన జరిగింది. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ నుంచి ఆర్టీసీ క్రాస్‌రోడ్ వరకు జరిగిన ఈ ర్యాలీకి ఎమ్మెల్సీ కవిత నేతృత్వం వహించారు. వీరమరణం చెందిన జవాన్ మురళీనాయక్‌కు నివాళులర్పించారు.

## గ్రాట్యుటీ ఉద్యోగుల హక్కు.. దానం కాదు

రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపుల్లో జాప్యమెందుకు?

సకాలంలో అందజేయడంలో ప్రభుత్వం విఫలం


ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఎత్తిచూపుతున్నది

ఇట్లయితే ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం పోతుంది

ఉచితాలపై ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైంది

రిటైర్మెంట్ బెనిఫిట్స్‌పై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

పిటిషనర్‌కు రెండు నెలల్లో చెల్లించాలని ఆదేశాలు



హైదరాబాద్, మే 9 (నమస్తే తెలంగాణ): ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాట్యుటీ, ఇతర ఉద్యోగ విరమణ ప్రయోజనాలు వారి హక్కు అని, అది సర్కారు దాతృత్వం కాదంటూ హైకోర్టు ప్రభుత్వానికి మొట్టికాయలు వేసింది. రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపులు తీవ్ర జాప్యం కావడంపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. అంతేకాకుండా, చెల్లింపుల్లో జాప్యం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఎత్తిచూపుతున్నదని ఘాటు వ్యాఖ్య చేసింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజల్లో విశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉంటుందని, అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగుల్లో అసంతృప్తి పెరిగే ఆస్కారం కూడా ఉంటుందని హెచ్చరించింది. రాజకీయ పార్టీలు ఆర్థిక వనరులపై స్పష్టతలేకుండా పలు పథకాలను ...మిగతా 8లో



**అమరులకు నివాళి**

పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన పర్యాటకులకు, పాక్ కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన పౌరులకు, సైనికుడికి శుక్రవారం ఖమ్మంలో జరిగిన ఓ కార్యక్రమంలో నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, మాజీ ఎమ్మెల్యేలు తదితరులు






### 'రేషన్' తొలగింపుపై తిరుగుతూ పోయిన ప్రాణం!

ఇటీవల రేషన్ కార్డులో నుంచి పేరు తొలగించిన ప్రభుత్వం

తిరిగి చేర్చాలంటూ నాలుగురోజులుగా వృద్ధుడి ప్రయాస

ఎంపీడీవో ఆఫీసు వద్దే గుండెపోటుతో మల్లయ్య మృతి › 7

### కాంటా పెడ్తలేరని ధాన్యానికి నిప్పు!

వడ్ల కొనుగోళ్లు చేపట్టకపోవడంపై రోడ్డెక్కిన రైతులు › 11

జాజిరెడ్డి గూడెం, తొర్రూరు రహదారులపై ఆందోళనలు

రైతుల నిరసనకు మద్దతు తెల్పిన బీఆర్‌ఎస్ నాయకులు